www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – II

## TENTH CLASS SOCIAL STUDIES MODEL PAPER

## PAPER - I (TELUGU VERSION)

**సమయం: 2 గం.45 ని.** **పార్టు – A & B** **గరిష్ఠ మార్కులు: 40**

సూచన: ప్రశ్నపత్రం **(A & B)** చదువుకోవడానికి **15** నిమిషాలు, జవాబులు రాయడానికి **2.30** గంటలు కేటాయించారు.

**సమయం: 2 గంటలు** **పార్టు – A** **మార్కులు: 30**

### సెక్షన్ – I

సూచనలు: **i)** కింది నాలుగు ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** అతిస్వల్ప సమాధాన ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. **4 × 1 = 4**

**1.** భారతదేశంలో కొన్ని ప్రదేశాల్లో వివిధ నెలల్లోని ఉష్ణోగ్రతల్లో అంతగా తేడా లేనప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఎంతో తేడా ఉంది. శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు ఏవి?

**2.** ఆదాయం కంటే ఇతర ముఖ్యమైన అంశాలు ఏవి?

**3.** రాంపురంలోని వ్యవసాయ కూలీలకు కనీస కూలి కంటే తక్కువ కూలి ఎందుకు లభిస్తుంది?

**4.** కింది పటాన్ని పరిశీలించి ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: భారతదేశ ప్రామాణిక రేఖాంశం ఏయే రాష్ట్రాల మీదుగా వెళుతుంది?

### సెక్షన్ – II

సూచనలు: **i)** కింది అయిదు ప్రశ్నలకు **4 – 5** వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** స్వల్ప సమాధాన ప్రశ్నలు.

**iii)** ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు. **5 × 2 = 10**

**5.** విదేశీ వాణిజ్యం, విదేశీ పెట్టుబడులకు మధ్య ఉన్న తేడా ఏమిటి?

www.eenadupratibha.net

**6.** కింది పై గ్రాఫ్‌ల ఆధారంగా ఒక పట్టికను తయారు చేయండి.

**మూడు రంగాల్లో ఉపాధి వాటా**




**7.** ప్రజాపంపిణీ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడానికి రెండు సూచనలివ్వండి.

**8.** భారతదేశంలో స్త్రీ, శిశు హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని గణాంకాలు చెబుతున్నాయి. కారణాలు రాయండి.

**9.** ఇక్కడ ఇచ్చిన గ్రాఫ్ ఆధారంగా భారతదేశంలోని అంతరాల గురించి క్లుప్తంగా రాయండి.




**భారతదేశంలో వార్షిక ఆదాయం ఆధారంగా కుటుంబాల పంపిణీ (లక్షల్లో) (2010 సర్వే)**

## సెక్షన్ – III

సూచనలు: **i)** కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు 8 – 10 వాక్యాల్లో సమాధానాలు రాయండి.

**ii)** దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.

**iii)** ఈ ప్రశ్నలకు అంతర్గత వెసులుబాటు **(Internal Choice)** ఉంటుంది.

**iv)** ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు. **4 × 4 = 16**

**10.** ఎ) భారతదేశంలోని భూ స్వరూపాలన్నీ సారవంతమైనవి కావు. కొన్ని వ్యవసాయానికి పనికిరావు. మైదానాలు తోడ్పడినంతగా పీఠభూమి ప్రాంతాలు వ్యవసాయానికి తోడ్పడవు. ఎందుకో వివరించండి.

**(లేదా)**

బి) ఇంటి బయట పనిచేసే ఆడవాళ్లు కొన్ని ఇబ్బందులు పడుతూ ఉంటారు. భారతదేశంలో ఎక్కువ రాష్ట్రాల్లో లింగ వివక్ష ఉంది. స్త్రీలు ఇంటి బయట పని చేయడానికి, లింగ వివక్షకు మధ్య ఉన్న సంబంధం ఏమిటి?

www.eenadupratibha.net

**11.** ఎ) గతంలో భూమి వేడెక్కడానికి లేదా చల్లబడటానికి చాలా సమయం పట్టేది. దీని వల్ల భూమిమీద ప్రాణులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మారడానికి సమయం దొరికేది. ప్రస్తుతం భూమి చాలా తొందరగా వేడెక్కుతోంది. ఇది వినాశకర మార్పులకు దారి తీయవచ్చు. పారిశ్రామిక విప్లవం తర్వాత భూమి వేడెక్కడానికి కారణం మానవ చర్యలే.

భూగోళం వేడెక్కటంలో మానవుడి పాత్ర ఎంతవరకు ఉంది? మీ అభిప్రాయాలను రాయండి.

**(లేదా)**

బి) కృష్ణా నదికి ఉపనది అయిన తుంగభద్ర నదీ జలాలను దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పంచుకుంటాయి. వ్యవసాయం జీవనోపాధిగా 80% జనాభా ఆధారపడిన ఈ రాష్ట్రాల్లో నీళ్లు ఎంతో ముఖ్యం. గత కొన్ని దశాబ్దాల నుంచి తుంగభద్ర ఆనకట్ట నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతోంది. 50 సంవత్సరాల కిందట ఆనకట్ట నీటి నిల్వ సామర్థ్యం 376.6 కోట్ల ఘనపు మీటర్లు కాగా, ఆ తర్వాతి కాలంలో 84.9 కోట్ల ఘనపు మీటర్ల మేర తగ్గిపోయింది- దీనిపై వ్యాఖ్యానించండి.

**12.** ఎ) వివిధ కారణాల వల్ల ప్రజలు వలసలు వెళుతూ ఉంటారు. వలసలు వెళ్లిన వాళ్లు ఆ ప్రాంతంలో సమస్యలు సృష్టిస్తారా? లేదా సమస్యలకు కారణం అవుతారా? మీ సమాధానానికి కారణాలు రాయండి.

**(లేదా)**

బి) పట్టణీకరణ వల్ల తలెత్తే సమస్యలేవి? వాటిని పరిష్కరించాలంటే మనం ఏం చేయాలి? తగిన సూచనలివ్వండి.

**13.** కిందివాటిని భారతదేశ పటంలో గుర్తించండి.

ఎ) 1) మూడు సముద్రాలున్న ప్రదేశం

2) ద్వీపకల్ప పీఠభూమిలోని రెండో పెద్ద నది.

3) పాఠశాల విద్యా విప్లవంగా పరిగణిస్తున్న రాష్ట్రం

4) మలబారు తీరం

**(లేదా)**

బి) 1) భారతదేశ దక్షిణాది అంచు

2) ఆంధ్రప్రదేశ్ రాజధాని

3) వివాదానికి కారణమైన గుజరాత్‌లోని ఆనకట్ట

4) పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు కలిసే ప్రాంతం

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | మార్కులు: 10

## సెక్షన్ – IV

సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.

$20 \times \frac{1}{2} = 10$

**14.** కిందివాటిలో తప్పుగా జత చేసింది? ( )

A) రెండు నదుల మధ్య ప్రాంతం – అంతర్వేది

B) పశ్చిమ కనుమలు, నీలగిరి కలిసే ప్రదేశం – గుడలూరు

C) "వి" ఆకారపు లోయలు – ఆరావళి

D) సతతహరిత అరణ్యాలకు ప్రఖ్యాతిగాంచిన శ్రేణి – నిమ్నహిమాలయాలు

**15.** కిందివాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి. ( )

i) వడ్లు, ఊక, బియ్యం లాంటివి మాధ్యమిక వస్తువులకు ఉదాహరణ.

ii) మొత్తం ఉత్పత్తిలో సేవా రంగం ప్రముఖ స్థానంలో ఉంది.

iii) వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు.

A) మూడూ సరైనవే B) మూడూ సరైనవి కావు

C) i, iii సరైనవి D) ii, iii సరైనవి

**16.** కిందివాటిలో ఉత్పత్తి కారకాలు ఏవి? ( )

A) భూమి, శ్రమ B) భూమి, భౌతిక పెట్టుబడి

C) భూమి, వ్యక్తులు D) అన్నీ

**17.** క్లైమోగ్రాఫ్ దేన్ని సూచిస్తుంది? ( )

A) ప్రదేశం ఎత్తు

B) ఉష్ణోగ్రత వర్షపాతాల్లోని వ్యత్యాసం

C) అక్షాంశాలు

D) రేఖాంశాలు

**18.** రెండు నదుల కలయిక వల్ల పుట్టిన నది ఏది? ( )

A) బ్రహ్మపుత్ర B) గోదావరి C) కృష్ణా D) గంగ

**19.** పట్టణీకరణ పెరగడమంటే? ( )

A) ప్రజల అవకాశాలు పెరగడం

B) ఆర్థిక కార్యకలాపాలు పెరగడం

C) ఎన్నో సమస్యలు ఉత్పన్నమవడం

D) పైవన్నీ

**20.** వలసలు ప్రధానంగా జరిగే ప్రాంతాలు ఏవి? ( )

A) గ్రామాల నుంచి గ్రామాలకు B) పట్టణాల నుంచి పట్టణాలకు

C) గ్రామాల నుంచి పట్టణాలకు D) పట్టణాల నుంచి గ్రామాలకు

★ కింది పట్టికను చదివి 21, 22 ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.

ప్రపంచ జనాభా – గతం, భవిష్యత్తు అంచనా (మిలియన్లలో)

సంవత్సరం

| ప్రాంతం/సం॥ము | 1500 | 1600 | 1700 | 1800 | 1900 | 1950 | 1999 | 2012 | 2050 | 2150 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ప్రపంచం | 458 | 580 | 682 | 978 | 1,650 | 2,521 | 5,978 | 7,052 | 8,909 | 9,746 |
| ఆఫ్రికా | 86 | 114 | 106 | 107 | 133 | 221 | 767 | 1,052 | 1,766 | 2,308 |
| ఆసియా | 243 | 339 | 436 | 635 | 947 | 1,402 | 3,634 | 4,250 | 5,268 | 5,561 |
| యూరప్ | 84 | 111 | 125 | 203 | 408 | 547 | 729 | 740 | 628 | 517 |
| లాటిన్ అమెరికా & కరేబియన్ | 39 | 10 | 10 | 24 | 74 | 167 | 511 | 603 | 809 | 912 |
| ఉత్తర అమెరికా | 3 | 3 | 2 | 7 | 82 | 172 | 307 | 351 | 392 | 398 |
| ఓషియానియా | 3 | 3 | 3 | 2 | 6 | 13 | 30 | 38 | 46 | 51 |

**21.** ప్రపంచ జనాభా మొదటిసారి రెట్టింపు కావడానికి సుమారుగా ఎన్ని సంవత్సరాలు పట్టింది? ( )

A) 300 B) 200 C) 350 D) 250

**22.** ఎక్కువ కాలం పాటు అధిక జనాభా ఉన్న ఖండం ఏది? ( )

A) యూరప్ B) ఆసియా C) ఆఫ్రికా D) ఉత్తర అమెరికా

**23.** నియంతలను తొలగించడానికి జరిగిన విప్లవాలను ప్రసార మాధ్యమాల్లో ఏమని పేర్కొన్నారు? ( )

A) ఆసియా వసంతం B) యూరప్ వసంతం

C) మాన్‌సూన్ వసంతం D) అరబ్ వసంతం

★ ఇచ్చిన పట్టికను పరిశీలించి 24, 25 ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.

డిసెంబరు 2011లో వివిధ వ్యవసాయ పనులకు ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ కూలి రేట్లు (రూపాయలలో)

| కార్మికులు | దున్నటం | విత్తటం | కలుపు తీయటం | నాట్లు వేయటం | కోత | పోత | నూర్పిడి | పత్తి ఏరడం |
|---|---|---|---|---|---|---|---|---|
| పురుషులు | 214 | 197 | 215 | - | 164 | 168 | 152 | - |
| స్త్రీలు | - | 152 | 130 | 143 | 126 | 124 | 118 | 136 |

**24.** ఒక పనికి ఆడవాళ్ల కంటే మగవాళ్లకు ఎక్కువ కూలి లభించడానికి కారణం ఏమిటి? ( )

A) మగవాళ్లు బలమైనవారు అవడం

B) ఆడవాళ్లు పని సరిగా చేయలేరు

C) ఆడవారి కంటే మగవారు ఎక్కువ పని చేయగలరనే భావన.

D) పైవన్నీ

**25.** మగవాళ్లు మాత్రమే చేస్తున్న పనులు ఏవి? ( )

A) దున్నడం, విత్తడం, కలుపుతీయడం, నాట్లు వేయడం

B) కోత, పోత, నూర్పిడి, దున్నడం, విత్తడం, కలుపు తీయడం.

C) కలుపుతీయడం, నాట్లు వేయడం, నూర్పిడి, పత్తి ఏరడం

D) పైవేవీకావు

**26.** ప్రజలు తక్కువ కేలరీల ఆహారం తీసుకోవడానికి ముఖ్య కారణం? ( )

A) కొనుగోలు శక్తి తక్కువగా ఉండటం

B) సరిపడా ఆదాయం లేకపోవడం

C) పేదరికం, నిరుద్యోగం

D) పైవన్నీ

★ కింది పటాన్ని గమనించి 27, 28 ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.




**27.** 'B' సూచించిన ప్రదేశంలో జరిగిన ఉద్యమం? ( )

A) చిప్కో ఉద్యమం

B) నర్మదా బచావో ఆందోళన

C) రసాయనిక మందుల వాడకంపై ఆందోళన

D) పైవేవీకాదు

**28.** కిందివాటిలో సరైంది? ( )

A) పురుగు మందులను నిషేధించిన రాష్ట్రం – D

B) నర్మదా బచావో ఆందోళన – C

C) ఎండోసల్ఫాన్ పిచికారీ చేయించింది – B

D) చెట్లను పల్లెవాసులు హత్తుకోవడం – A

**29.** కోటి జనాభాకి మించి ఉన్న నగరాలను ఏమంటారు? ( )

A) మెట్రోపాలిటన్ నగరాలు B) మహా నగరాలు

C) క్లాస్ I నగరాలు D) ఏదీకాదు

**30.** భారతదేశం నుంచి పశ్చిమ ఆసియాకు వలస వెళ్తున్న వాళ్లు ఎవరు? ( )

A) నైపుణ్యం ఉన్నవాళ్లు

B) నైపుణ్యం లేనివాళ్లు

C) నైపుణ్యం లేని, కొంత నైపుణ్యం ఉన్న పనివాళ్లు

D) సాంకేతిక విద్యను అభ్యసించినవారు

www.eenadupratibha.net
www.eenadupratibha.net

**31.** ఒకే విస్తీర్ణంలో సంవత్సరంలో ఒకటి కంటే ఎక్కువ పంటలను పండించడాన్ని ఏమంటారు? ( )

A) బహుళ పంటల ఉత్పత్తి
B) హరిత విప్లవం
C) బహుళ పంటల సాగు
D) ఖరీఫ్ పంటల సాగు

**32.** ఒక దేశం కంటే ఎక్కువ దేశాల్లో ఉత్పత్తులను నియంత్రించే సంస్థలను ఏమంటారు? ( )

A) ఏక జాతి సంస్థ
B) ప్రభుత్వ కంపెనీలు
C) బహుళ జాతి సంస్థలు
D) విదేశీ సంస్థలు

**33.** బరువు సూచీ (బి.ఎం.ఐ) దేన్ని తెలుపుతుంది? ( )

A) పోషకాహార స్థాయి
B) బరువు
C) ఎత్తు, బరువులు
D) అన్నీ

**పార్టు – B సమాధానాలు**

14-C; 15-A; 16-D; 17-B; 18-D; 19-D; 20-C; 21-A; 22-B; 23-D; 24-C; 25-B; 26-D; 27-A; 28-A; 29-B; 30-C; 31-C; 32-C; 33-A.

www.eenadupratibha.net
www.eenadupratibha.net